
www.prajasakti.com

ప్రజాశక్తి

బుధవారం 19 ఏప్రిల్ 2023 5 తూర్పుగోదావరి



ఉత్సాహంగా అంబేద్కర్ చరిత్ర కంజరి కథ

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలు, ఆలోచనా విధానాల పై నేటి యువతకు అవగాహన కల్పించాలని అంబేద్కర్ జీవిత చరిత్ర కంజరి కథ ఏర్పాటు చేసినట్లు అంబేద్కర్ కల్చరల్ యూనియన్ సభ్యులు తెలిపారు. మంగళవారం మండల కేంద్రం ఉండ్రాజవరం లూథరన్ చర్చి వద్ద కంజరి కథను ప్రేక్షకులు శ్రద్ధగా వీక్షించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ కల్చరల్ యూనియన్ అధ్యక్షులు తప్పెట్ల శేషగిరి, వైస్ ప్రెసిడెంట్ పెనుమాల నాగేశ్వరరావు, కన్వీనర్ కోట వెంకటరావు, పెనుమాల షాలెం పాల్గొన్నారు.



కంజరి కథ చెబుతున్న కళాకారుడు

స్పాట్ వాల్యుయేషన్‌కు సర్వం సిద్ధం



- నేటి నుంచి 26 వరకూ మూల్యాంకనం
- ఉపాధ్యాయుల సమాయత్తం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

పదో తరగతి జవాబు పత్రాల మూల్యాంకనానికి జిల్లా విద్యాశాఖ సర్వం సిద్ధం చేసింది. సిఎస్‌ఇ ఆదేశాల మేరకు స్పాట్ వాల్యుయేషన్ 26వ తేదీ వరకూ నిర్వహించాల్సి ఉంటుంది. ఈ నెల 3న 10వ పరీక్షలు ప్రారంభమైన విషయం విదితమే. జిల్లావ్యాప్తంగా ఏర్పాటు చేసిన 126 పరీక్షా కేంద్రాల్లో 26,129 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరయ్యారు. జిల్లాల పునర్విభజన అనంతరం నిర్వహించిన తొలి పరీక్షలు కావడంతో అధికారులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. ఎటువంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు ప్రశాంతంగా ముగియడంతో అధికారులు, తల్లిదండ్రులతో పాటు, విద్యార్థులు ఊపిరి పీల్చుకున్నారు. వారు ఫలితాల కోసం ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో నేటి నుంచి 26వ తేదీ వరకూ 8 రోజుల పాటు మూల్యాంకనం చేసేలా పాఠశాల విద్యాశాఖ ఆదేశాలను జారీ చేసింది. ఇప్పటికే అన్ని మండలాల నుంచి 10వ తరగతి జవాబుపత్రాలు జిల్లాకు చేరాయి. జిల్లా కేంద్రం రాజమహేంద్రవరంలోని బాలికల ప్రభుత్వసుపత్రిలో స్పాట్ క్యాంపు నిర్వహించనున్నారు. స్పాట్‌కు జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఐటి సెల్ క్షేత్రస్థాయి నుంచి డేటాను సేకరించారు. స్పాట్‌కు అవసరమైన చీఫ్ ఎగ్జామినర్లు (సిఇ), అసిస్టెంట్ ఎగ్జామినర్లు (ఎఇ), స్పెషల్ అసిస్టెంట్లతో పాటు ఇతర స్టాఫ్‌ను డిఇఒ అబ్రహాం నియమించారు. అసిస్టెంట్ ఎగ్జామినర్లు 40 జవాబు పత్రాలను మూల్యాంకనం చేయాల్సి ఉంటుంది. ఎఇ మూల్యాంకనం చేసిన జవాబుపత్రాల్లోని మార్కులను స్పెషల్ అసిస్టెంట్లు కౌంట్ చేస్తారు. విద్యార్థులు అదనంగా(ఎక్సెస్) జవాబులు రాశారా అన్నది కూడా చూడాల్సి ఉంటుంది. రాసి ఉంటే వాటిని మూల్యాంకనం చేశారా అన్నది కూడా చెక్ చేయాలి. అదనంగా రాసిన సమాధానాలకు ఎక్కువ మార్కులు వచ్చి ఉంటే. వాటినే పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. చీఫ్ ఎగ్జామినర్లు, ఎఇలు దిద్దిన పేపర్లను కనీసం 20 చెక్ చేయాల్సి ఉండగా, ఇసి 60 పేపర్లు చెక్ చేయాల్సి ఉంటుంది. అసిస్టెంట్ క్యాంపు ఆఫీసర్లు కనీసం ఒక్కో ఎఇలు దిద్దిన రెండు పేపర్లను వెరిఫై చేయాల్సి ఉంటుంది. డిప్యూటీ క్యాంపు ఆఫీసర్ నిత్యం కనీసం 45 పేపర్లను, క్యాంపు ఆఫీసర్ 20 పేపర్లను వెరిఫై చేయాల్సి ఉంటుంది. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకూ స్పాట్ వాల్యుయేషన్ జరగనుంది. ఈ నేపథ్యంలో డిఇఒ స్పాట్ కేంద్రాన్ని పరిశీలించి ఉపాధ్యాయులకు కావల్సిన సౌకర్యాలు, వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టారు.

మూల్యాంకన విధుల్లో 800 మంది ఉపాధ్యాయులు

నేటి నుంచి టెన్త్ స్పాట్ వాల్యుయేషన్ నిర్వహిస్తున్నాం. అన్ని ఏర్పాట్లు చేశాం. ఎసిఇలు, చీఫ్ ఎగ్జామినర్లు, అసిస్టెంట్ ఎగ్జామినర్లు ఇతర సిబ్బందిని నియమించాం. వేసవి నేపథ్యంలో ఎగ్జామినర్లకు గాలి, వెలుతురు చక్కగా ఉండేలా అన్ని సదుపాయాలు కల్పిస్తున్నాం. ఉదయమే 9 గంటలకు స్టాఫ్ రిపోర్ట్ చేసుకోవాలి. 800 మంది ఉపాధ్యాయులు మూల్యాంకన విధులు నిర్వహిస్తారు.

- అబ్రహాం, డిఇఒ, తూర్పుగోదావరి జిల్లా

ధాన్యం సేకరణపై మిల్లర్ల సంతృప్తి

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

రైతులకు మేలు చేసే విధానంలో ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డి ఆలోచనతో చేపట్టిన ధాన్యం సేకరణపై మిల్లర్లు పూర్తి స్థాయిలో సంతప్తి వ్యక్తం చేశారని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు పేర్కొన్నారు. స్థానిక ఆనం కళా కేంద్రం మంగళవారం తూర్పు గోదావరి, అంబేద్కర్ కోనసీమ, కాకినాడ జిల్లాల రైస్ మిల్లర్లతో నిర్వహించిన సమావేశంలో మంత్రి నాగేశ్వరరావు మాట్లాడారు. ముఖ్యమంత్రి రైతులకు మేలు జరిగే విధంగా ఆన్‌లైన్ విధానంలో ధాన్యం సేకరణ చేపట్టే ప్రక్రియను గత ఏడాది నుంచి అమలు చేస్తున్నట్లు చెప్పారు. అప్పుడు కొందరు వ్యక్తుల ప్రోద్బలంతో వ్యతిరేకించిన వారు, పెద్ద ఎత్తున ఆందోళన చేశారన్నారు. ఇటీవల దువ్వలో ఆర్‌బికెలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సమయంలో వారే వచ్చి ఆన్‌లన్ విధానంతో ఎంతో మేలు చేకూరుతోందని చెప్పార న్నారు. ఆఫ్ లైన్ విధానంలో జరిపిన వాటికి నేటికీ డబ్బులు రాక ఇబ్బందులు పడుతున్నామని, అటు రైతులకు, ఇటు మిల్లర్లకు న్యాయం చేయాలన్న ప్రభుత్వ లక్ష్యం, ముఖ్యమంత్రి ఆలోచన అభినందనీయం అన్నారు. గత ఖరీఫ్‌లో ధాన్యం సేకరణకు సహకారం అందించిన మిల్లర్లకు ప్రభుత్వం తరపున కతజ్ఞతలు తెలియ జేస్తున్నట్టు చెప్పారు. రైతుల ఆనందం ఈ ప్రభుత్వ విధానం అన్నారు. ఖరీఫ్ సీజన్‌లోలా కాకుండా రబీలో అరుదల సమస్య ఉండదని, ఎప్పటి కప్పుడు లోడ్ దింపుకుని సహకారం అందించాలని కోరారు. గత ఖరీఫ్ సీజన్ సమయంలో ధాన్యం కొనుగోలు సమస్యలు ప్రస్తుత రబీలో ఎదురయ్యే అవకాశం లేదని తెలిపారు. ఇకపై ఏ సీజన్‌లో పంట కొనుగోలు చేసే వాటికి ఆ పంట సీజన్‌లోనే చెల్లింపులు చేసే విధానం అమలు చేస్తామన్నారు. మన రాష్ట్రంలో పండించే జయ బొండాలకి కేరళ రాష్ట్రంలో మంచి డిమాండ్ ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖ కార్యదర్శి, ఎఫ్‌సిఐ సిఎండితో ఈ విషయమై హామీ ఇచ్చారని తెలిపారు. పౌర సరఫరాల శాఖ కమిషనర్ హెచ్. అరుణ్ కుమార్ మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో మిల్లర్ల సమస్యలు ప్రత్యక్షంగా తెలుసు కునేందుకు ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలు చేసిన తదుపరి గొడౌన్‌లో భద్ర పరిచే విధనం, ఆన్లైన్ సాంకేతిక సమస్యలు వారి నుంచి నేరుగా తెలుసుకునేందుకు ఇది ఒక చక్కటి వేదికగా నిలిచిందన్నారు. సాగు చేసిన పంట కోత నుంచి మిల్లుకు చేరే వరకు రైతు చేసే ప్రతి ఒక్క రూపాయి ఖర్చు రైతుకు అందలన్నది ప్రభుత్వం ఉద్దేశ్యం అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఆన్లైన్ సేకరణకు మిలర్లు పూర్తి స్థాయిలో మద్దతు ప్రకటించడం ఆనంద దాయకం అన్నారు. మద్దతు ధరకు ఒక్క పైసా తగ్గకుండా రైతులు పండించిన పంట కొనుగోలు ప్రభుత్వ విధానం అన్నారు. మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రెసిడెంట్ ద్వారంపూడి వీరభద్రారెడ్డి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియలో మిలర్స్ తరపున ప్రభుత్వాని తమ పూర్తిమద్దతు ఉంటుందని పేర్కొన్నారు. తేమ శాతం విషయంలో గత ఖరీఫ్ లో కొంత ఇబ్బందులు ఎదుర్కొన్నట్టు చెప్పారు. అటువంటి పరిస్థితులు ఉత్పన్నం కాకుండా ఆర్‌బికెల్లో తేమ శాతం పక్కగా ఉండాలని వివరించారు. రైతులు ఇబ్బంది పడకుండా సకాలంలో గన్నీ బ్యాగులు అందిస్తామని, ఖరీఫ్ సీజన్లో చిన్న గన్నీ బ్యాగ్‌లు ఇంకా కొన్ని అందాల్సి ఉందని చెప్పారు.

ఈ సమావేశంలో అంబేద్కర్ కోనసీమ జిల్లా జాయింట్ కలెక్టర్ ధ్యాన్‌చంద్, కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలాక్కియా, తూర్పు గోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్ ఎన్.తేజ్ భరత్, మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బి.మోహనరెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల శాఖ విసి అండ్ ఎండి జి.వీర పాండ్యన్, జాయింట్ కలెక్టర్లు ఎన్.తేజ్ భరత్, హెచ్‌ఎం ధ్యాన్‌చంద్, ఎస్.ఇలాకియా, డిఎస్‌ఒ పి.ప్రసాదరావు, సివిల్ సప్లయ్ జిల్లామేనేజరు ఎ.కుమార్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి కారుమూరి

మోడీని ఇంటికి పంపేందుకే ప్రచారభేరి



ప్రచార జాతాలో పాల్గొన్న నేతలు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

బిజెపి హటావో దేశ్ బచావో నినాదంతో రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటికీ ప్రచారభేరి నిర్వహిస్తున్నట్టు సిపిఎం, సిపిఐ జిల్లా కార్యదర్శులు తాటిపాక మధు, బి.పవన్ పిలుపునిచ్చారు. మంగళవారం శ్యామల సెంటర్ నుంచి ప్రచారభేరి ప్రారంభించి కోటిపల్లి బస్సు స్టాండ్ వరకు సాగింది. ప్రజలకు కరపత్రాలు పంచుతూ పలుచోట్ల నాయకులు మాట్లాడారు. వామపక్ష నాయకులూ మాట్లాడుతూ నరేంద్ర మోడీ అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక వాగ్దానాలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఉద్యోగాలు ఇవ్వకపోగా జిఎస్‌టి వంటి అనాలోచిత నిర్ణయాల వల్ల అనేక కంపెనీలు మూతపడి కోట్లాదిమంది ఉద్యోగాలు కోల్పోయారన్నారు. అచ్చేదిన్ అంటూ నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచి సామాన్యులపై పెనుభారాలు మోపారన్నారు. పెరుగుతున్న నిరుద్యోగం, పేదరికం, ద్రవ్యోల్బణం తగ్గించకుండా మత రాజకీయాలు చేస్తూ యువతను పక్కదారి పట్టిస్తూ అధికారంలో సాగుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి వి.కొండలరావు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి, జట్ల లేబర్ యూనియన్ అధ్యక్షులు కుంద్రపు రాంబాబు, దేముడు బాబు, వెంకటరావు, నల్లా రామారావు పాల్గొన్నారు.

రావూరుపాడులో ఉద్రిక్తత

ప్రజాశక్తి-తాళ్లపూడి

వేగేశ్వరపురంలో ఈ నెల 14న జరిగిన వివాదం సద్దుమణగక మునుపే రావూరుపాడులో మంగళవారం మరో వివాదం ఉద్రిక్తతకు దారి తీసింది. గ్రామంలో విద్యుత్ స్తంభాలపై అంబేద్కర్ జయంతి రోజున జైభీమ్ అని రాసి ఆ ప్రాంతంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. మంగళవారం గ్రామానికి చెందిన మరొక సామాజిక తరగతికి చెందిన వారు జై భీమ్ పదాలను చెరిపివేసి వేరే కుల నినాదాలు రాసి అలజడి లేపడానికి ప్రయత్నించారు. విషయం తెలుసుకున్న పోలీసులు సకాలంలో స్పందించి గ్రామానికి చేరుకుని సంబంధిత వ్యక్తులను అదుపులోకి తీసుకుని వివాదాన్ని సరిదిద్దారు. ముందు జాగ్రత్త చర్యగా వేగేశ్వరపురంలో ఉన్న పోలీసు బలగాలను రావూరుపాడు తరలించారు.



వేగేశ్వరపురంలో గ్రామస్తులతో మాట్లాడుతున్న పోలీసులు

అంబేద్కర్ విగ్రహాన్ని తిరిగి ప్రతిష్టించాలి

ప్రజాశక్తి-నిడదవోలు

పశ్చిమ గోదావరి జిల్లా ఇరగవరం మండలం తూర్పు విప్పర్రు గ్రామ కూడలిలో తొలగించిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని తిరిగి ప్రతిష్టించాలని కెవిపిఎస్ రాష్ట్ర నాయకులు జువ్వల రాంబాబు డిమాండ్ చేశారు. మంగళవారం తూర్పు విప్పర్రులో రాంబాబు పర్యటించారు. గ్రామ పెద్దలు, యూత్ సభ్యులతో మాట్లాడారు. అనంతరం తణుకు పాతూరు అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో మంత్రి కారుమూరి నాగేశ్వరావును కలిసి తొలగించిన స్థానంలోనే విగ్రహాన్ని తిరిగి ప్రతిష్టించాలని కోరారు. అనంతరం నిడదవోలు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చౌక్ వద్ద విగ్రహాన్ని తిరిగి ప్రతిష్టించాలని నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా గ్రామ కూడలిలో ఆయన ఫ్లెక్సీ పెట్టడాన్ని సహించలేని అగ్ర కుల ఆధిపత్య శక్తులు ఫ్లెక్సీని చించివేశారని, అంతే కాకుండా దుర్భాషలాడారని తెలిపారు. 500 మంది ర్యాలీగా ఫ్లెక్సీలు పెడితే మారణ హోమం సష్టిస్తామని చేసిన వికత చేష్టలను అందరూ తీవ్రంగా వ్యతిరేకించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టి.సర్వేశ్వరరావు, టి.నాని, లెనిన్ అశోక్, భరత్, సంతోష్, అనిల్, శేఖర్, సతీష్, రవి పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న రాంబాబు, గ్రామస్తులు



సమీక్షలో మాట్లాడుతున్న అధికారులు

ఫ్యామిలీ ఫిజీషియన్ లక్షాలపై సమీక్ష

ప్రజాశక్తి-చాగల్లు

ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమాల్లో భాగంగా సాధించాల్సిన లక్ష్యాలపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.వెంకటేశ్వరరావు మంగళవారం పలువురు అధికారులతో సమీక్షించారు. చాగల్లు సిహెచ్‌సిలో సమీకత అభివద్ధి లక్ష్యాల సాధనలో ప్రగతిపై ఆయన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ ప్రోగ్రాం ప్రతి సచివాలయంలో నెలలో రెండుసార్లు నిర్వహించాలని, గర్భిణులు, స్త్రీలు, బాలికల్లో రక్తహీనత నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. మాతా శిశు మరణాల రేట్లను కనిష్ట స్థాయికి తీసుకురావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ డాక్టర్ జి వరలక్ష్మి, డాక్టర్ రాజకుమారి, డాక్టర్ బి.మౌనిక, డాక్టర్ బి.సుధీర్, డాక్టర్ ఈ.తనూజ పాల్గొన్నారు.

తాళ్లపూడిలో శాంతి కమిటీ ఏర్పాటు

ప్రజాశక్తి-తాళ్లపూడి

మండలంలోని రెండు గ్రామాల్లో ఇటీవల చోటు చేసుకున్న వివాదాల నేపథ్యంలో తహశీల్దారు ఆధ్వర్యంలో మంగళవారం శాంతి కమిటీ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహశీల్దారు టి.రాధిక మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో ముందుగా శాంతి కమిటీలు ఏర్పాటు చేయడం ద్వారా అల్లర్ల నివారణకు ముందు జాగ్రత్తలు తీసుకోవచ్చని చెప్పారు. తాళ్లపూడి ఎస్ఐ కెవి.రమణ మాట్లాడుతూ గ్రామాల్లో ఏ విధమైన వివాదాస్పద సంఘటనలు జరిగినా పాలకులు నాయకులు వెంటనే స్పందిస్తే పరిస్థితులు చేయి దాటకుండా చూడవచ్చని చెప్పారు. వివాదాస్పద సంఘటనల్లో విద్యార్థులు ఉంటే బైండోవర్ కేసులు నమోదు చేయడం వల్ల వారి భవిష్యత్తు దెబ్బతింటుందని, ఇటువంటి విషయాలపై తల్లిదండ్రులు పిల్లలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఎంపిడిఒ ఎం.రాజశేఖర్ మాట్లాడుతూ వ్యక్తిగత స్వేచ్ఛకు ఆటంకం కలిగించకూడదన్నారు. పలువురు ప్రజా ప్రతినిధులు లాయర్లు మాట్లాడుతూ ఇటువంటి శాంతి కమిటీలు ఏర్పాటు మంచి కార్యక్రమం అని అన్నారు. ఈ సమావేశంలో తాడిపూడి గ్రామ సర్పంచ్ నామ గోపాలం, జెడ్‌పి వైస్ ఛైర్‌పర్సన్ పోసిన శ్రీలేఖ నాయకులు గూడా విజయరాజు పలు గ్రామాల నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దార్

జగన్‌ను సాగనంపేందుకు జనం సిద్ధం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

తుగ్లక్ నిర్ణయాలతో ప్రజలను అన్ని విధాల ఇబ్బందులకు గురి చేస్తున్న జగన్ ప్రభుత్వాన్ని 2024లో ఇంటికి సాగనంపేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని రాజమహేంద్రవరం సిటీ ఎంఎల్ఏ ఆదిరెడ్డి భవానీ శ్రీనివాస్ అన్నారు. స్థానిక 50వ డివిజన్‌లోని డంపింగ్ యార్డు సమీపంలోని ఆర్ అండ్ బి వాంబే గహాల వద్ద రాజమండ్రి పార్లమెంట్ కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి కొయ్యల రమణ, మాజీ కార్పొరేటర్ తాడి మరియ ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భవానీ పాల్గొన్నారు. జగన్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించారు. అనంతరం ఎంఎల్ఏ భవానీ మాట్లాడుతూ జగన్ అధికారం చేపట్టినప్పటి నుంచి ప్రజలు అన్ని విధాలుగా పడరాని పాట్లు పడుతున్నారన్నారు. ఒక్క ఛాన్స్ ఇచ్చినందుకు జగన్ రాష్ట్రాన్ని అధోగతి పాల్జేస్తున్నారన్నారు. తాము ప్రజల కష్టాలు తెలుసుకునేందుకు వెళుతుంటే 2019 ఎన్నికల్లో తెలియక జగన్ పార్టీకి ఓట్లు వేసామని, ఇప్పుడు ఇదేం ఖర్మ అంటూ బాధపడుతున్నామని అంటున్నారని తెలిపారు. జగన్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాష్ట్రానికి ఒక్క పరిశ్రమ తీసుకురాకపోగా, టిడిపి హయాంలో తీసుకువచ్చిన పరిశ్రమలను తుగ్లక్ నిర్ణయాలతో వెల్లగొడుతున్నారని ఆరోపించారు. 2024లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్, కుడుపూడి సత్తిబాబు, బుడ్డిగ గోపాలకష్ణ, నక్కా దేవీవర ప్రసాద్, తురకల నిర్మల, బుడ్డిగ రాధాకష్ణ, ధన్‌రాజ్, కార్యనిర్వాహక కార్యదర్శి బుడ్డిగ రవి, పాల్గొన్నారు.



కిట్లు అందజేస్తున్న దాత

వైడాల్ నిర్ధారణ కిట్లు అందజేత

ప్రజాశక్తి- నల్లజర్ల

నల్లజర్ల ప్రభుత్వాసుపత్రిలో రోగుల కోసం వైడాల్ (టైఫాయిడ్) పరీక్షకు సంబందించిన టెస్ట్ కిట్లను కమ్యూనిటీ పారామెడిక్స్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అందజేసేందుకు ముందుకొచ్చింది. అసోసియేన్ అధ్యక్షులు బోడిగడ్ల సీతారాం 200 మందికి సరిపడా టైఫాయిడ్ పరీక్ష కిట్లను అందించారు. నల్లజర్ల పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ తెల్లం గంగాధరరావు ఆధ్వర్యంలో సిహెచ్‌సి హెల్తాఫీసర్ కలిదిండి వెంకట చంద్రశేఖరరాజుకు వీటినిఅందజేశారు. ప్రజారోగ్యం కోసం ప్రభుత్వం అందిస్తున్న ప్రత్యేక సేవలకు స్పందించి తాము సైతం ప్రజారోగ్య పరిరక్షణ సేవలో పాలుపంచుకోవాలని తాను ఈ కార్యక్రమం నిర్వహించానని దాత సీతారాం పేర్కొన్నారు.

పచ్చిరొట్టతో భూసారం పెంపుదల

ప్రజాశక్తి-గోపాలపురం

భూసారం పెంచుకోవడానికి పచ్చిరొట్ట ఎంతగానో దోహదపడుతుందని మండల వ్యవసాయ శాఖ అధికారి బి.రాజారావు సూచించారు. పచ్చిరొట్ట పైరులైన జనుము, పిల్లి పెసర విత్తనాలు రైతు భరోసా కేంద్రం వద్ద 50 శాతం సబ్సిడీపై రైతులకు అందించేందుకు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. పిల్లి పెసర పూర్తి ధర కిలో రూ.97 సబ్సిడీపై రూ.48.50కు, జనుము ధర రూ.84కు గాను సబ్సిడీపై రూ.42కు అందిస్తున్నట్టు తెలిపారు. పచ్చిరొట్ట విత్తనాలు పెంచి దున్నడం వల్ల నేలలు సారవంతంగా ఉంటాయన్నారు.

రైల్వేస్టేషన్ అభివృద్ధికి చర్యలపై ఎంపీ విజ్ఞప్తి

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

రైల్వే శాఖకు భారీ ఆదాయం వచ్చే సాంస్కతిక, పర్యాట రాజధానిగా గుర్తింపు పొందిన రాజమహేంద్రవరంలో రైల్వే స్టేషన్ల అభివద్ధికి తగు చర్యలు తీసుకోవాలని సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్‌ను ఎంపీ మార్గాని భరత్ రామ్ విజ్ఞప్తి చేశారు. ఆయన హైదరాబాద్‌లో రైల్వే జిఎం అరుణ్ కుమార్ జైన్‌ను ఎంపీ ఎంపీ భరత్ కలిసి మాట్లాడారు. ప్రధాన రైల్వేస్టేషన్‌కు తూర్పు వైపున మరో ప్లాట్‌ఫారమ్ నిర్మాణ ఆవశ్యకతను ఎంపీ భరత్ ఈ సందర్భంగా జిఎంకు వివరించారు. 'చిత్రాంగి' ప్యాలెస్ రైల్వే అధికారులకు రెస్ట్ హౌస్‌గా ఉపయోగిస్తున్నారని, కానీ నేడది అందుకు తగ్గట్టుగా లేదన్నారు. ఎపి ప్రభుత్వం హేవలాక్ సమీపంలోని రైల్వే భూమిని కోరుతోందన్నారు. పర్యాటకం, రహదారి అభివద్ధికి. మున్సిపల్ కమిషనర్ రాజమండ్రి రైల్వే కోసం వివిఎల్.పురంలోని భూమిని ఎంపిక చేశారని, ఈ విషయం తుది దశకు చేరుకుందని రైల్వే జిఎంకు భరత్ వివరించారు.



జిఎంతో మాట్లాడుతున్న ఎంపీ భరత్

ప్రజాసేవలో లయన్స్ క్లబ్

ప్రజాశక్తి-పెరవలి

జిల్లా లయన్స్ గవర్నర్ డాక్టర్ పంకజాక్షన్ మంగళవారం పెరవలిలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరవలి మండలం లయన్స్ క్లబ్ గత సంవత్సర కాలంగా నిర్వహించిన పలు సేవా కార్యక్రమాలను పరిశీలించి సంతప్తి వ్యక్తం చేశారు. మండలంలో 18 గ్రామాల్లో క్లబ్ సేవలు అందించడం పట్ల గవర్నర్ సంతోషం వ్యక్తం చేశారు. సేవా కార్యక్రమాలు చేస్తూ రికార్డులు సక్రమంగా నిర్వహి రారని అభినందించారు. ఎం.శ్రీహరి స్వామి, రామలింగేశ్వరరావు, రాజకుమారి పాల్గొన్నారు.

కార్టూ'నిజం'





లోకేష్ యాత్రలో వాసు

లోకేష్ పాదయాత్రలో ఆదిరెడ్డి వాసు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం


టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి వాసు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందన్నారు. ప్రజలంతా ఆయన వద్దకు వచ్చి సమస్యలు విన్నవిస్తున్నారని తెలిపారు. యువ గళం పాదయాత్రతో తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం వచ్చిందన్నారు. రాష్ట్రంలో ప్రజలు 2024 ఎన్నికల్లో తమ ఓట్లతో వైసిపికి గుణపాఠం చెబుతారని, టిడిపి అఖండమైన మెజారిటీతో అధికారంలోకి వస్తుందన్నారు.

వయో వృద్ధుల సంక్షేమంపై అవగాహన

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

తల్లిదండ్రులు, వయోవృద్ధుల సంక్షేమ చట్టంపై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. కొవ్వూరు ఆర్‌డిఒ ఎస్.మల్లిబాబు మాట్లాడుతూ చాలా వరకు సమస్యలను కౌన్సెలింగ్ ద్వారా పరిష్కరించేందుకు అవకాశముంటుందని అందువల్ల తల్లిదండ్రులు, వయోవృద్ధుల సంక్షేమ చట్టం-2007 ననుసరించి డివిజినల్ స్థాయిలో కన్సిలేషన్ ఆఫీసర్‌ను నియమించాల్సిందిగా వద్ధుల నుంచి వచ్చే ఫిర్యాదులను చట్ట పరిధిలో త్వరితగతిన పరిష్కరించనున్నట్టు తెలిపారు. విభిన్న ప్రతిభావంతులు, ట్రాన్స్‌జెండర్, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఎడి వి.కామరాజు మాట్లాడుతూ సమన్వయ శాఖల అధికారులతో కలిసి చట్ట పరంగా వృద్ధులకు ఉన్న హక్కులపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ తరపున సిహెచ్.నరసింహారావు మాట్లాడుతూ తల్లిదండ్రులను వృద్ధాప్యంలో బాగా చూసుకోవాల్సిన బాధ్యత పిల్లలపై ఉందన్నారు. స్వర్ణాంధ్ర సేవా సంస్థ నిర్వాహకులు డాక్టర్ గుబ్బల రాంబాబు మాట్లాడుతూ జిల్లాలోని అన్ని డిపార్టుమెంట్ల వారూ సమన్వయంతో పని చేస్తూ వృద్ధుల సంక్షేమానికి కృషి చేయాలని పిలుపు ఇచ్చారు. అనంతరం జాతీయ వృద్ధుల హెల్ప్ లైన్ 14567 కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం ఆర్‌డిఒ అమృత వర్షిణి, జిల్లా ఆసుపత్రుల సమన్వయకర్త డాక్టర్ సనత్ కుమారి, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కొండా నిర్మల, పుష్కర మాతా కాన్వెంట్ కమిటీ వృద్ధాశ్రమ నిర్వాహకులు పి.సుందర్ రాజు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న ప్రతినిధులు



ప్రజాశక్తి
www.prajasakti.com

నేరాలు ఘోరాలు

వృద్ధుని ఆత్మహత్య

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

సామర్లకోట మండలం మాధవపట్నం రైల్వే గేటు వద్ద మంగళవారం గురువారం జగ్గంపేటకు చెందిన మేడిశెట్టి ప్రకాశరావు (65) అనే వృద్ధుడు ఆత్మహత్యకు పాల్పడినట్టు రైల్వే పోలీసులు తెలిపారు. క్యాన్సర్ వ్యాధితో జీవించడం కష్టతరమని భావించి, కుటుంబీకుల కష్టాలను చూడలేక ప్రకాశ రావు రైల్వే గేటు వద్ద ఆత్మహత్యకు పాల్పడ్డాడని తెలిపారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసును కాకినాడ రైల్వే పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఫోటోరైటప్:

ఉరేసుకుని వ్యక్తి బలవన్మరణం

ప్రజాశక్తి -యానాం

యానాం పట్టణపరిధిలో ఓ వ్యక్తి సోమవారం రాత్రి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.ఎస్సై శేరు నూకరాజు తెలిపారు. పట్టణపరిధిలోని సిద్దార్ధనగర్ లో నివాసం ఉంటున్న పేరాబత్తుల రాము (38) అనే వ్యక్తి స్థానిక మట్టాగార్డెన్స్ బ్లడ్ బ్యాంక్ రోడ్డులో మెడకు తాడు బిగించుకుని ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడన్నారు. మంగళవారం స్థానికులు సమాచారం అందించడంతో సంఘటనా స్థలాన్ని పరిశీలించి, మతదేహాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం స్థానిక జిజిహెచకు తరలించారన్నారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సివుందని కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నామన్నారు.



కంటి వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

400 మందికి కంటి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - తాళ్లరేవు

తాళ్ళరేవు బాప్టిస్ట్ చర్చిలో క్రీమ్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ దొమ్మేటి వసంతరావు, జడ్పిటిసి దొమ్మేటి సామ్యూల్ సాగర్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. పిఠాపురం సిఎంసి కంటి ఆసుపత్రి వైద్యులు 400 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా కళ్ళజోళ్లుఅందజేశారు. శస్త్ర చికిత్సలు అవసరమైన వారిని గుర్తించి పిఠాపురం ఆసుపత్రిలో చికిత్సకు ఎంపిక చేసినట్టు నిర్వాహకులు సామ్యూల్ సాగర్ తెలిపారు.

జగనన్న కంటి వెలుగు పరీక్షలు

ప్రజాశక్తి - కరప

కరప చిరంజీవి కల్యాణ మండపంలో మంగళవారం గ్రామసర్పంచ్ సాదె ఆశాజ్యోతి లోహిదాస్ జగనన్న కంటి వెలుగు శిబిరం ప్రారంభించారు. 60ఏళ్ల నిండిన వృద్ధులకు కరప వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస నాయక్ ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ సురేఖ నాగలక్ష్మి 45 మందికి కంటిపరీక్షలు నిర్వహించారు. వీరిలో 36 మందికి కళ్లజోళ్లుఅవసరమని గుర్తించారు. వారందరికీ కళ్లజోళ్ల ఆశావర్కరు ఇంటికి తెచ్చి ఇస్తారని డాక్టర్ తెలిపారు. సిహెచ్ఒ కుమారి, పిహెచ్ఎన్ బాలామణి, హెచ్ వి,సత్యనారాయమ్మ, ఎంఎల్హెచ్పి రెహనాబేగమ్, ఆశావర్కర్లు రెడ్డి వెంకటలక్ష్మి, వై.వి. అనంతలక్ష్మి, ఆచంట వెంకటలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



అల్లిపూడి దళితవాడలో షెటిల్ కోర్టుకు వేయించిన గ్రావెల్

దళితవాడల్లో క్రీడా మైదానాల అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి - కోటనందూరు

దళిత వాడల్లో క్రీడమైన క్రీడా మైదానాల అభివద్ధికి ప్రభుత్వం కషి చేస్తుందని మండల కో ఆప్షన్ సభ్యులు జగటాల కోట సత్తిబాబు అన్నారు. మంగళవారం నాడు అల్లిపూడి గ్రామంలో దళిత వాడలో ఉన్న షటిల్ క్రీడ మైదానం అధ్వానంగా ఉండడం చూసి తన సొంత నిధులతో క్రీడామైదానం అభివృద్ధికి గ్రావిల్ వేయించారు. ఈ సందర్భంగా సత్తిబాబు మాట్లాడుతూ కోట నందూరు మండల పరిధిలో దళితవాడలో 15 ఉన్నాయని, ఆయా గ్రామాల్లో వాలీబాల్, షటిల్ కబడి క్రీడలను ఎక్కువగా ఆడతారని అన్నారు. ఆయా గ్రామాల్లో ఉన్న క్రీడా మైదానాలకు అభివృద్ధి పరచడానికి ఎంపిపి ఎల్ శ్రీనివాస్, రోడ్లు భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా దృష్టికి తీసుకువెళ్లి క్రీడ మైదానాల అభివృద్ధికి నిధులు కేటాయించే విధంగా చర్యలు పడతామని క్రీడాకారులకు హామీ ఇచ్చారు. దళిత వాడలో ఉన్న షటిల్ కోర్టుకు మండల కో ఆప్షన్స్ సభ్యులు కోట సత్తిబాబు తన సొంత నిధులతో గ్రావిల్ వేయించడంపై క్రీడాకారులు ఆనందం వ్యక్తం చేశారు.



శివరామ నాయకర్‌కు నివాళులర్పిస్తున్న కార్తీక్ నాయకర్, ఉపాధ్యాయులు

ఆదర్శనీయుడు శివరామ నాయకర్

ప్రజాశక్తి - కాకినాడ

ఆదర్శనీయుడు కీ.శే. మల్లాడి శివరామ నాయకర్ అని పలువురు వక్తలు అన్నారు. శివరామనాయకర్ ద్వితీయ వర్ధంతి సందర్భంగా ఎమ్.ఎస్.ఎన్ చారిటీస్ ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలో మంగళవారం సభ నిర్వహించారు. శివరామ నాయకర్ చిత్రపటానికి ఆయన కుమారుడు ఎమ్.ఎస్.ఎన్ చారిటీస్ చైర్మన్, వంశపారంపర్య ధర్మకర్త మల్లాడి కార్తీక్ నాయకర్ పూలమాల వేసి నివాళులర్పించారు కార్యక్రమంలో హెచ్ఎం ఎం.ఎస్.సుబ్రహ్మణ్యం, పొన్నమండ విజయ కుమార్, హెూతా చంద్రమౌళి, ఉపాధ్యాయులు ఎమ్.వి.ఎస్ రామకష్ణ, బి.సంపత్ కుమార్, కేసరి శ్రీనివాస రావు, జి.శ్రీనివాస్, సి.హెచ్ శ్రీహరి రావు నాయుడు, పి.ధనలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

యానాం వార్తలు



చైర్మన్ గోపాలకష్ణకి విద్యుత్ సమస్యలపై ఫిర్యాదులు చేస్తున్న స్థానికులు

విద్యుత్ సమస్యలపై ఫిర్యాదులు

ప్రజాశక్తి - యానాం

యానాం నియోజకవర్గ పరిధిలో విద్యుత్ వినియోగదారుల సమస్యలను పరిష్కరించేందుకు మంగళవారం స్థానిక విద్యుత్ శాఖ కార్యాలయంలో పుదచ్చేరి కన్జూమర్ గ్రీవెన్స్ సెస్ రీడ్రెస్సల్ ఫోరమ్ ధ్వర్యంలో పరిష్కారవేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా ఫోరమ్ చైర్మెన్ గోపాలకృష్ణ, ఎఇ లంక కృష్ణారావు, మెంబరు జితేందర్, అడ్వకేట్ మూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు వినియోగదారులు లోఓల్టేజి సమస్యలు, నూతన మీటర్లు ఏర్పాటు, పలు మీటర్ల మరమ్మతులు తదితర సమస్యలపై పిర్యాదులను అందజేశారు. ఆంధ్రాలో ఆక్వా చెరువులకు సబ్సిడీపై ఇస్తున్న విద్యుతఖ్ రాయితీ విధానాన్ని యానాంలో సైతం అమలు చేయాలని పలువురు ఆక్వా రైతులు కోరారు. సుమారు 20 వరకు పిర్యాదులు రాగా 4 కేసులను నమోదుచేశారు. ఫిర్యాదులపై 15 రోజుల్లో చర్యలు తీసుకుని పరిష్కరిస్తామని అధికారులు తెలిపారు.



దాహార్తిని తీర్చుకుంటున్న మహిళలు

చలి వేంద్రాల ఏర్పాటు

వేసవిలో ప్రజలు దాహార్తిని తీర్చేందుకు ఓల్డ్ ఏజ్ హెూం వ్యవస్థాపకులు మల్లాడి కృష్ణారావు ఆధ్వర్యంలో పలుచోట్ల చలివేంద్రాలు ఏర్పాటు చేశారు. మంగళవారం కొత్త బస్టాండ్, పాత బస్టాండ్, కురసం పేట,జిప్మర్ సెంటర్లలో మజ్జిగ చలివేంద్రాలు ఏర్పాటుచేసి వాహన దారులకు, పాదాచారులకు,స్కూల్ పిల్లలకు మజ్జిగ పంపిణీ చేశారు.

వైల్డ్‌గా మీ కోసం వస్తూనే ఉంటా

- హీరో అక్కినేని అఖిల్

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

అభిమానులు తన మీద పెట్టిన బరువును మోస్తూనే ఎప్పటికప్పుడు వారి ముందుకు వైల్డ్‌గా వస్తూనే ఉంటానని హీరో అక్కినేని అఖిల్ అన్నారు. కాకినాడలో ఏజెంట్ మూవీ ట్రైలర్ లాంచ్ వేడుకను శ్రేయస్ మీడియా ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సినీ ఆటోగ్రఫీ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణు, నిర్మాత సుంకర అనిల్, హీరో అక్కినేని అఖిల్, హీరోయిన్ సాక్షి విద్య పాల్గొన్నారు. నిర్మాత సుంకర అనిల్ మాట్లాడుతూ అఖిల్‌తో సినిమా పెద్దగానే చేయాలనుకున్నానని, బడ్జెట్ విషయంలో రాజీ పడకుండా పని చేసినట్టు చెప్పారు. ఏప్రిల్ 28న సినిమా ప్రేక్షకుల ముందుకు వస్తుందన హీరో అఖిల్ ప్రకటించారు.



ట్రైలర్ లాంఛింగ్‌లో పాల్గొన్న అక్కినేని అఖిల్, మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ



విద్యార్థులతో మాట్లాడుతున్న ఆర్‌జెడి నాగమణి

కెజిబివి పాఠశాల్లో ఆర్‌జెడి ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి - శంఖవరం (అన్నవరం)

శంఖవరంలో ఉన్న కస్తూరిబా గాంధీ ఉన్నత పాఠశాలను విద్యాశాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ నాగమణి మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు పాఠశాల సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు ముఖ్యంగా విద్యార్థుల్లో ఈ వేసవి సెలవుల్లో తమ ఇళ్ల వద్ద ఏ విధంగా ఉండాలి భద్రత నియమాలు ఏ విధంగా పాటించాలన్న విషయాలపై వివరించారు. క్రమశిక్షణతో ఉండి పెద్దలకష్టం అర్థం చేసుకుని విద్యార్థులు తమ భవిష్యత్తుని తీర్చి దిద్దుకోవాలని వివరించారు. అనంతరం విద్యార్థులకు అందించే ట్యాబ్‌లు ఏ విధంగా పనిచేస్తున్నాయని తెలుసుకున్నారు 2023 అకడమిక్ సంవత్సరంలో ఆరో తరగతి, ఇంటర్‌లో ప్రవేశ విద్యార్థులు గురించి ఆరా తీశారు. తొలుత విద్యార్థులతో కలిసి పాఠశాలలో వండిన భోజనాలు రుచి చూసి సంతప్తి వ్యక్తం చేశారు కార్యక్ర మంలో జిసిడిఒ ఉమామహేశ్వరి, ఎంఇఒ వెంకట రమణ, ఎపిమోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కృష్ణవేణి, కెజిబివి ప్రిన్సిపాల్ బి.బాలమణి, సిబ్బంది పాల్గొన్నారు.

జాబ్ కార్డులు పోయాయని కూలీల మొర

ప్రజాశక్తి - తాళ్లరేవు

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఉపాధి కూలీల జాబ్ కార్డులు స్థానిక ఫీల్డ్ అసిస్టెంట్ తప్పిదం వల్ల జాబ్ కార్డులు కోల్పోయామని కూలీలు మొరపెట్టుకున్నారు. ఈ సందర్భంగా జార్జిపేటలో సర్పంచ్ పేర్ని ఆదినారాయణమూర్తి అధ్యక్షతన జరిగిన గ్రామసభలో పలువురు స్థానిక ఫీల్డ్ అసిస్టెంట్ సి.హెచ్.రాజేశ్వరిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో ఉపాధి పని లేక కుటుంబాలు ఇబ్బందులు పడాల్సి వస్తుందని పలువురు కూలీలు వాపోయారు.

దీనిపై ఎన్ఆర్ఇజిఎస్ ఎపిఒ అన్నపూర్ణ వివరణ కోరగా 2022 డిసెంబర్‌లో ఉపాధి కూలీల అన్ని జాబ్ కార్డులను ఆధార్ అనుసంధానం చేసే సమయంలో ఉపాధి పనికి వచ్చే కూలీలు, రాని కూలీల పేర్లు ఆన్‌లైన్‌లో నమోదు చేశామన్నారను. ఆ సమయంలో కొందరు పనికి వచ్చే ఉపాధి కూలీల పేర్లు పొరపాటుగా ఆన్‌లైన్‌లో తొలగించబడ్డాయన్నారు. దీనికి సంబంధించి జార్జిపేటలో 16, ఇంజరంలో 20, కోరంగిలో 18 ఇతర ప్రాంతాల్లోనూ కలిపి మండల వ్యాప్తంగా సుమారు 80 జాబ్ కార్డులు ఈ విధంగా తొలగించబడ్డాయని ఆమె తెలిపారు. అయితే జాబ్ కార్డులు కోల్పోయిన కూలీల వివరాలను మళ్లీ తిరిగి ఆన్‌లైన్ పొందుపరిచామని, త్వరలోనే కూలీలకు జాబ్ కార్డులు అందిస్తామని అన్నపూర్ణ వివరించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు టేకుమూడి ఈశ్వరరావు మాట్లాడుతూ పొరపాటున సాఫ్ట్‌వేర్ లో తొలగించబడిన కూలీలకు వెంటనే జాబ్ కార్డులు ఇచ్చి వారందరికీ పని కల్పించాలని డిమాండ్ చేశారు.



జార్జి పేట గ్రామసభలో ఫీల్డ్ అసిస్టెంట్ పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఉపాధి కూలీలు

ఆకట్టుకున్న అంబేద్కర్ కళా రూపాలు

ప్రజాశక్తి - సామర్లకోట

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా స్థానిక సామర్లకోట పూర్ణ కళ్యాణ మండపంలో హైదరాబాద్‌కు చెందిన అభ్యు దయ ఆర్ట్స్ క్రియేషన్స్ కళాకారులు అంబేద్కర్ జీవిత చరిత్రను కళ్ళకు కట్టినట్లు చూపించే సంఘం శరణం గచ్ఛామి" అనే కథా రూపకం ప్రదర్శిస్తున్నారు. సామర్లకోట ట్రాన్స్కో ఎఇ పి.రమేష్ కుమార్, కౌన్సిలర్ నేతల హరి బాబుల ఆధ్వర్యంలో ప్రదర్శించిన కార్యక్ర మంలో పట్టణ పరిధిలోని ప్రజా నాట్యమండలి, సిపిఐ నాయకులు, అధిక సంఖ్యలో అంబేద్కర్ సంఘ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు. అంబేద్కర్ జీవిత చరిత్ర, రాజ్యాంగ రచన విషయాలను రెండున్న గంటల పాటు కళ్ళకు కట్టినట్లు కళాకారులు ప్రదర్శించారు.



'సంఘం శరణం గచ్ఛామి' కథా రూపంలో ఓ సన్నివేశం

అగ్ని ప్రమాదాల నివారణపై డెమో

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం అగ్నిమాపక కేంద్రం ఎడిఎఫ్ఒ ఎం శ్రీహరి జగన్నాథ్ ఆధ్వర్యంలో మంగళవారం తిరుమల ఏజెన్సీ పెట్రోల్ బంకు వద్ద, ఏడిబి రోడ్డు లోని పరిశ్రమల వద్ద అగ్ని ప్రమాదాల నివారణపై డెమోతో కార్మికులకు, ప్రజలకు అవగాహన కల్పించి, కరపత్రాలను పంపిణీ చేశారు. ఎల్ఎఫ్‌లు పి ఆర్ ఆర్ ప్రసాద్, జి దుర్గాప్రసాద్, డిఒపి ఎస్.అప్పన్న, ఎఫ్ఎం లు ఎండి యాకూబ్, జి చిరంజీవి, ఎం రాజు పాల్గొన్నారు.

వృద్ధులకు చీరల పంపిణీ

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మండలం రాయభూపాలపట్నంలో ఆ గ్రామానికి చెందిన ఆర్.బి పట్నం యూత్ ఆధ్వర్యంలో మంగళవారం వద్ద మహిళలకు చీరలు పంపిణీ చేశారు కార్యక్రమంలో యూత్ సభ్యులు సిద్దు,నీతి పూడి సురేష్,వడ్లపాటి నవీన్,శివ పాల్గొన్నారు.

పాశర్లపూడిలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - మామిడికుదురు

పాశర్లపూడి లో సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ అధ్యక్షుడు యువివి.సత్య నారాయణ మంగళవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతు దళారులు, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా రైతులు నేరుగా కొనుగోలు కేంద్రాలు ద్వారా విక్రయించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో సిఇఒ వై.ఎ.సుబ్బారావు, అగ్రికల్చర్ టెక్నికల్ అసిస్టెంట్లు ఉదయ్, వై.వికాస్, కె.నరేష్, బి.సుబ్రహ్మణ్యం, రైతులు, బొరుసు వెంకటేశ్వరరావు ,వాసంశెట్టి సురేంద్ర, తదితరులు పాల్గొన్నారు.



ప్రారంభిస్తున్న సొసైటీ అధ్యక్షులు

రాగి జావతో విద్యార్థుల ఆరోగ్యానికి మేలు

ప్రజాశక్తి - ఆలమూరు

రాగిజావతో విద్యార్థుల ఆరోగ్యానికి మేలు కలుగుతుందని ఎంఇఒ మురళి సత్యనారాయణ అన్నారు. మండల విద్యా వనరుల శాఖ కార్యాలయంలో పాఠశాలల హెచ్ఎం లకు మంగళ వారం రాగిపిండి, బెల్లం పొడిని ఆయన పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం క్రమం తప్పకుండా ఈ జావాను తయారుచేసి తగిన మోతాదులో ఇవ్వాలన్నారు. వారికి అందజేసిన విధానాన్ని ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. అనంతరం విద్యార్థుల హాజరు ప్రకారం ప్రతి పాఠశాలకు తగినంత రాగి పిండిని, బెల్లం పొడిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **మండపేట** స్థానిక సంగమేశ్వర కాలనీలోని ఎంపిపి పాఠశాల్లో జగనన్న గోరుముద్ద పథకంలో భాగంగా విద్యార్థులకు రాగిజావను అందించేందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిట్టూరి వెంకట శ్రీధర్ మంగళవారం గ్లాసులు పంపిణీ చేశారు. మండపేట మండలంలో 68 ప్రభుత్వ పాఠశాలలకుగాను 7712 మంది విద్యార్థులకు గ్లాసులు పంపిణీ చేసినట్లు ఎంఇఒ నాయుడు రామచంద్ర తెలిపారు.



ఆలమూరులో రాగిపిండి అందజేస్తున్న ఎంఇఒ

వారం రోజుల్లో అంబేద్కర్ విగ్రహాలను తిరిగి ప్రతిష్ఠించాలి

ప్రజాశక్తి-అమలాపురం

జిల్లాలో పలుచోట్ల తొలగించిన అంబేద్కర్ విగ్రహాలను వారంరోజుల్లో పునఃప్రతిష్ట చేయాలని దళిత ప్రజా సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. అంబేద్కర్ విగ్రహాలపై దౌర్జన్యానికి నిరసిస్తూ కామన గురువు మెండు వారి పేటలో మంగళవారం దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన సభ నిర్వహించారు. దళిత ఐక్యవేదిక చైర్మన్ డి.బి.లోక్ అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో పలువురు నాయకులు మాట్లాడుతూ కామన గురువు పంచాయతీ సిద్ధార్థ నగర్ లో ఏర్పాటుచేసిన అంబేద్కర్ విగ్రహాన్ని దౌర్జన్యంగా తొలగించిన పోలీస్ రెవెన్యూ అధికారులపై కఠిన చర్యలు తీసుకొని, వారం రోజుల్లో తొలగించిన చోటే అంబేద్కర్ విగ్రహాన్ని, అదే రోజు తొలగించిన ఐదు అంబేద్కర్ విగ్రహాలను ప్రభుత్వమే పునప్రతిష్ట చేయాలన్నారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామన్నారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యులు పందిరి శ్రీహరి, గెడ్డం సంపద రావు, దళిత ప్రజా సంఘాల నాయకులు జంగా బాబురావు, ఇసుకపట్ల రఘుబాబు, రేవు తిరుపతిరావు, బొంతు రమణ, మెండు రమేష్ బాబు, సర్పంచ్ నక్క అరుణ కుమారి తదితరులు పాల్గొన్నారు.

టిడిపి హయాంలోనే దళితుల అభివృద్ధి

ప్రజాశక్తి-అమలాపురం

దళితుల అభివృద్ధి టిడిపి హయాంలోనే జరిగిందని అమలాపురం పార్లమెంట్ నియోజకవర్గ టిడిపి ఇంఛార్జ్ జియం హరీష్ బాలయోగి అన్నారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ దళితులపై ఎలాంటి వాఖ్యలు చేయలేదని, అలా చేసినట్టు 24 గంటల్లో నిరూపించాలని లేని పక్షంలో రాజీనామాలు చేసి తమ చిత్తశుద్ధి నిరూపించుకోవాలని పి.గన్నవరం ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు, ఎంఎల్‌సి బొమ్మి ఇజ్రాయేల్‌లకు హరీష్ సవాల్ విసిరారు. వారి వైఖరిని నిరసిస్తూ మంగళవారం అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేసి, ముక్తేశ్వరం సెంటర్‌లో హరీష్ బాలయోగి ధర్నా నిర్వహించారు. అనంతరం పోలీసులకు తగు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో నామన రాంబాబు, మోకా ఆనంద సాగర్, చిట్టూరి శ్రీను, నేదునూరి వీర్రాజు, కుడుపూడి బుజ్జి, మందపాటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

అండర్ డ్రెయినేజీ వ్యవస్థ ఏర్పాటుకు డిమాండ్

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

ఈదరపల్లి గ్రామానికి అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని అమలాపురం అసెంబ్లీ టిడిపి నియోజకవర్గం ఇంచార్జ్ అయితాబత్తుల ఆనందరావు డిమాండ్ చేశారు. మంగళవారం ఈదరపల్లిలో ఆయన అధ్యక్షతన జరిగిన ఇదేం కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమం నిర్వహించారున. అనంతరం ఏర్పాటు చేసిన రచ్చబండ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి పెచెట్టి చంద్రమౌళి, జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు బడుగు సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే వైసిపి ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి-యంత్రాంగం

ప్రజాసంక్షేమమే వైసిపి ప్రభుత్వ లక్ష్యమని పలువురు ప్రజాప్రతినిధులు అన్నారు. జిల్లా పలుచోట్ల గడప..గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మంగళవారం నిర్వహించారు.

ఆత్రేయపురం గ్రామీణ ప్రాంతాల అభివృద్దే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. మర్లపాలెం గ్రామంలో గడప..గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గ్రామంలో అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న సత్య నారాయణరెడ్డిని పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.10వేల సాయం అందజేశారు. **మండపేట** ఏడిదలో గ్రామ సర్పంచ్ బూరిగ ఆశీర్వాదం ఆధ్వర్యంలో జరుగుతున్న గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం జరిగింది. ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ అందిస్తున్న పథకాలను వివరించారు. **అమలాపురంరూరల్** తాండవపల్లి సర్పంచ్ గంగుమళ్ళ ఏసుబాబు ఆధ్వర్యంలో గడప..గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. మంత్రి విశ్వరూప్ కుమారుడు శ్రీకాంత్ గ్రామంలోని ప్రజలకు అందుతున్న పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు.